


౧

"త్రివు నే రాజ్యం!" గట్టిగా ఓ ఉరుము ఉరిమేడు రామదాసు పంతులు.

"........" జవాబు లేదు.

"ఏమేవ్! పిలుస్తుంటే ఎవరికనుకున్నావ్?"

"అబ్బబ్బ! ఏం విసేస్తున్నారండీ-ఇహ మరీ సంసారంలో కాపురం చెయ్యడం నా తరంగాదు." అంటూ వచ్చిన రాజ్యలక్ష్మమ్మ "దేనికండీ? అంత చిరాకు?"

"చిరాకేమిటి-నా పిండాకూడు!"

"బాగానే ఉంది."

"ఆఁ!...బాగానే ఉందీ-నువ్వు సంసారివేనా?"

"అయితే ఇన్నాళ్ళూ నే నెవర్ననుకొని కాపురం చేస్తున్నారు?"

"ఓ చాల్లే-సంతోషించాను ముండా తెలివి తేటలకి."

"జరిగిందేమిటో చెప్పకుండా ఏవిటా అనవసర నిష్ఠూర్యాలు?"

"మహాచెడ్డ తెలియ నట్టే! దొంగవేషం, దొంగమాటలూ."

"ఎంత మీకు భార్య నయినా, యింకా దొంగాటకాలు, నాటకాలు ఆడేటంత దౌర్భాగ్యం నాకింకాపట్టలేదు, పెద్దల పుణ్యమా అని."

"పోనీ-గాని, అసలే నాకున్నది ఒక్కటే కోటు, దాన్నెలాగో ఇన్నాళ్ళవరకూ జాగ్రత్తగా వాడుతూవచ్చాను..."

"అయితే?"

"ఆ కోటునిండా సిరాపోసి తగలెట్టడం ఏమిటి చెప్పూ-నా మొహంలాగే ఉంది ఇల్లూ-ఇల్లాలు-గిల్లాల్లు..."

"అయ్యో! అయ్యో! నాకు తెలీదండీ."

"నీ పని కాకపోతే, ఉన్నాడు కదూ! వెంకి వెధవ! ఏడీవాడు?"

"బడికెళ్ళాడు-ఒచ్చే వేళయింది."

"వెధవ రానీ-చెప్తాను-ఒక్కడు కాదు గాని ప్రాణాన్ని పీకేస్తున్నాడు."

"ఎందుకండీ చిన్నపిల్లాడిమీద అంత కంట్రకం?"

"ఇలాంటి మాటలాడే వాడ్ని యింతదాకా మీరపెట్టావ్!"

"కాదండీ మరి-మన అబ్బాయి అప్పుడే పుస్తకం పట్టేడండీ - నాయుడుగారబ్బాయి యింకా గుణింతాల్లోనే ఉన్నాడుగదండీ."

"చాల్లే-నీపొంగు, అసలే నాకున్నది ఒకేఒక బంగారంలాంటి కోటు-ఇప్పుడు-ఈ రేవునింగు రోజుల్లో-గుడ్డలకరువు రోజుల్లో ఒకకోటు కుట్టించడం ఎంత కష్టమో నీకేం తెలుసు?"

"అబ్బా అదే వర్ణాపనా! మరి మీ ధోరణికి తెగువూ తెంపూ ఉండక్కర్లేదు కాబోలు."

'చాలు-బుద్ధిలేనిగాడిదని-నీతో చెప్పకొంటున్నాను-ఇక బుద్ధొచ్చింది-నీపని నువ్వుచూసుకో.'

రాజ్యం చురచురమూస్తూ వంటింట్లోకి వెళ్ళిపోతుంది.

... ... ...




వీధిలోంచి పలకా పుస్తకాలతో గోపీ పరుగెత్తుకుంటూ వస్తాడు. రావడంతోటే నవ్వు మొహంతో గట్టిగా "అమ్మా-తూడే-వాళ్ళ

సీత ఎలా కొడుతూందో'' అని అరుస్తూ పంచగార చిలక పట్టుకొని తింటూ ఉంటాడు.

వీధి ద్వారందగ్గిర ఓ అమ్మాయిఏడుస్తూ వచ్చినిలబడింది. గోపీ కంటె చాల చిన్నది.



నాన్నకొడుకువా? అమ్మకొడుకువా?

"'ఏఁమండీ ! నాతిరక షూ నాని నులుపి తీతుకున్నాడండీ'' అని అంటుంది బెక్కుతూ.

చిక్కాగ్గా వస్తున్న రామదాసుపంతులు- "వెధవ ఇంటికివస్తే గాలీవానా-ఏదో తగాదా ?......" కోపంగా ఉరుముతూ "ఇలారా ! గోపీ-ఇలారా!"

గోపీ తక్కుతూ తారుతూ వస్తాడు.

"ఆ అమ్మాయి చిలకముందు ఇచ్చి వెధవా.''

"నాది నాన్నా-ఆవేళ రధాయాత్రలో కొనుక్కున్నాను.''

"ఊఁ! మొన్న కొన్నది ఇవ్వాళ వరకూ నువ్వు దాచుకొన్నావేం! ముంచు చిలక ఇచ్చేయి!''

"తినీశాను నాన్నా !''

"తిండిపోతు వెధవా !'' ద్వారందగ్గిరి పిల్లవేపు తిరిగి "అమ్మా-నీకు పెద్దచిలక ఇస్తాను - పో - అమ్మా బంగారు తల్లివిటు-మా గోపీని కొడతాలే- మరెప్పుడూ నీ ఊసుపెట్టడు-వెళ్ళమ్మా'' అంటూ బుజ్జగించి పంపేస్తాడు రామదాసుపంతులు.

అమ్మాయి వెళ్ళిపోయింది. కొడుకుని చూసి, తెచ్చుకున్న కోపంతో రామదాసుపంతులు హుంకరించి "ఒరేయ్, కోటుమీద సిరా ఎవర్రా వలకపోశారు ?''

"అదేమో నాన్నా !......''

"అబద్ధం ఆడకుండా నిజంచెప్తే నీకు కానీయిస్తాను చెప్పు."

"'కానీకి యేమీ రాదు - అణాయిస్తే ...ఆ... నిజంచెప్తే తంతావ్ నాన్నా!"

"తన్నను చెప్పు.''

"మరేం నేనేమో- అసల్ నాకు తెలియదునాన్నా.''

"అదుగో-ఆ వేళ ఎర్రగుంట్లారబ్బాయిని కొట్టినప్పుడు ఎలాగ కొట్టేనో, అలాగ కొట్టేస్తాను నిజం చెప్పకపోతే''

"ఆవాళ - నిజంగా - నేను వాడ్ని కొట్టలేదు నాన్నా! - వాడే ముందు నన్ను కొట్టేడు.''

"ఆ తర్వాత నువ్వు వాడ్ని చావబాదేవు కదూ ?''

"'ఆఁ-ఆఁ ఆఁ, అసలు నేను కొట్టలేదు - మొదట. వాడే కరిచాడు-రక్తం కారింది - మళ్లా మాని మచ్చయిపోయింది.''

"ఏదీ ఆ మచ్చ ?''

"'ఆ మచ్చకూడా పోయింది నాన్నా!, సబ్బు రాచుకుంటానుకదూ-అంచేత పోయింది."

"'ఘుడుసు వెధవా !''

"నాన్నా-మీరు-ఆపీచుకి ఇక వెళ్ళరూ ?''

"'నన్ను ఎలాగేనా మరిపిద్దామని ఏం ఎత్తులు వేస్తున్నావురా !''

"'ఎత్తుకోవూ ? నాన్నా !"

"'ఓ సేయ్-రాజ్యం !''

రాజ్యలక్ష్మమ్మ వస్తుంది. భార్యరాగానే పెద్ద కళ్లుచేస్తూ రామదాసుపంతులు వింతగా "అయినా, రోజురోజుకీ ఎంత ఘుడుసువాడవుతున్నాడే నీ కొడుకు!!'' అంటూ లోలోపల మురిసిపోతూంటే

"నా కొడుకంటూ రేమిటి? మీ కొడుకుమాత్రం కాదూ ?'' అంటూంది రాజ్యలక్ష్మమ్మ గోపీ తల నిమురుతూ.

---

* ఆనందవాణి